W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
10-8-2025





# కుంగింది కాళేశ్వరం కాదు కాంగ్రెస్ కళ్ళే కుళ్లిపోయాయి



03

కుంగింది కాళేశ్వరం కాదు, కుళ్లిపోయింది కాంగ్రెస్ నేతల కళ్ళు. కాకతీయులు గొలుసుకట్టు చెరువులు తవ్వితే, కేసీఆర్ గొలుసుకట్టు రిజర్వాయర్లను నిర్మించారు. ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు కాళేశ్వరం గురించి మాట్లాడేముందు, మీ జిల్లాలో ఉన్న సీతారామ, భక్తరామదాసు ప్రాజెక్టులను పూర్తి చేయాలి అని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆదివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకత్వంతో కలిసి భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుకే అడ్డంకి

## ముగ్గురు మంత్రులున్నా.. ఇసుక కష్టమే





05

- వాగ్దానాలకే పరిమితమైన ఇసుక డిపోలు
- ఉచిత ఇసుక పేరుతో లబ్ధిదారుల దోపిడీ
- నిర్మాణానికి రుణభారం.. అప్పుల పాలవుతున్న పేదలు
- దూరపు రీచ్‌లు.. ఖర్చుతోబెట్టిన ఉచిత పథకం

ఇందిరమ్మ పథకం కింద లబ్ధిదారుల కలల ఇళ్లు నెరవేరాల్సిన చోట, ఇసుక కష్టాలు, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం, ప్రభుత్వ వాగ్దానాల విఫలం కారణంగా కలలే కరిగిపోతున్నాయి. ఖమ్మం జిల్లాలోనే 16,153 ఇళ్లు మంజూరయ్యినా, ఇప్పటికీ కేవలం రెండు ఇళ్లు మాత్రమే పూర్తిస్థాయిలో నిర్మాణం పొందడం ఆవేదన కలిగించే విషయం. ఇసుక డిపోలు ఏర్పాటు చేయకపోవడం, సంబంధం లేని దూరపు రీచ్‌లు కేటాయించడం వల్ల లబ్ధిదారులు లక్షలాది రూపాయలు అదనంగా ఖర్చు చేస్తూ అప్పుల బారిన పడుతున్నారు. ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇసుక సమస్య పరిష్కారం కాకపోవడం, ఉచిత ఇసుక పేరుతో ట్రాక్టర్ యజమానుల దోపిడీ ఆగకపోవడం, పేదలపై మళ్లీ భారమయ్యే దుస్థితి ప్రజల్లో విసుగును కలిగిస్తోంది.



06

# రాజీవ్ స్వగృహ ఫ్లాట్లకు మోక్షం

ఖమ్మం రూరల్ మండలం పోలంపల్లి వద్ద నిర్మించ బడిన రాజీవ్ స్వగృహ ఫ్లాట్లు ఎట్టకేలకు వెలుగులోకి రాబోతున్నాయి. దాదాపు పదేళ్లుగా అసంపూర్తిగా, నిర్లక్ష్యంగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్టును ప్రస్తుత ప్రభుత్వం పునరుద్ధరించింది. మొత్తం 575 ఫ్లాట్లకు సంబంధించి ఈనెల 8న టెండర్ల ప్రక్రియ ప్రారంభమ వుతుందని ప్రకటించడం, గృహ రహిత కుటుంబా లకు కొత్త ఆశలు నింపుతోంది. ఇప్పటివరకు పలు కారణాలతో నిలిచిపోయిన ఈ ప్రాజెక్టు, ఇప్పుడు పూర్తి స్థాయిలో వాడుకలోకి రానున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.



04

# రాయిగూడెంలో బీఆర్ఎస్ గల్లంతు

నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. పదిరోజుల వ్యవధిలో మూడోసారి వరుసగా పెద్ద ఎత్తున చేరికలు జరగడంతో గ్రామంలో బీఆర్ఎస్ ప్రభావం గల్లంతైపోయింది. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

# పామాయిల్ సాగు దేశానికే రోల్డ్ మోడల్

- పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు లక్ష్యం
- త్వరలో సిద్ధిపేటలో కొత్త ఫ్యాక్టరీ ప్రారంభం
- గెలల ధర పెంచేందుకు కృషి చేస్తాం
- అశ్వారావుపేట ఫ్యాక్టరీ మంత్రి తుమ్మల ఆకస్మిక తనిఖీ



**ఖమ్మం, మహా:** తెలంగాణ రాష్ట్రంలో పామాయిల్ సాగు పంట దేశానికి రోడ్డు మోడల్గా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఆదివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని మంత్రి తుమ్మల ఆకస్మికంగా పరిశీలించారు. తరచుగా బ్రేక్‌డౌన్‌లు జరుగుతున్నందుకు అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులు ఇబ్బందులు పడకుండా వెంటనే సాంకేతిక లోపాలను సరిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ పామాయిల్ సాగు తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయిల్‌ఫెడ్‌తో పాటు ప్రైవేట్ రంగం కూడా కొత్త రిఫైనరీల స్థాపనకు ముందుకు వస్తుందని చెప్పారు. ఈ ప్రయత్నాలు ఫలిస్తే తెలంగాణ దేశంలో పామాయిల్ ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు జరుగుతోంది. ఇంకా 31 జిల్లాల్లో ఇరవై లక్షల ఎకరాలు దీనికి అనుకూలం. ఒక్కో ఉమ్మడి జిల్లాలో లక్ష ఎకరాలు చొప్పున పది లక్షల ఎకరాల్లో సాగు పూర్తిచేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని ఆయన వివరించారు. అదేవిధంగా, ఆయిల్ ఫామ్ సాగులో అంతర పంటల ప్రాధాన్యాన్ని ప్రస్తావించారు. "రైతులు పామాయిల్ తోటల మధ్యలో మిరప, పప్పు ధాన్యాలు, కూరగాయలు వంటి పంటలు వేసుకోవచ్చు. దీని వలన వారికి అదనపు ఆదాయం వస్తుంది. ఒకే పంట మీద ఆధారపడకుండా విభిన్న పంటల ద్వారా రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి" అని ఆయన వివరించారు.ప్రస్తుతం ఆయిల్ ఫెడ్‌తో పాటు ప్రైవేట్ రంగం కూడా పామాయిల్ రిఫైనరీ ఫ్యాక్టరీల ఏర్పాటులోకి వస్తోందని ఆయన వెల్లడించారు. దీని వలన పామాయిల్ రైతులకు దీర్ఘకాలిక లాభాలు లభిస్తాయని స్పష్టం చేశారు. "ఒక వైపు రైతు లాభపడాలి. మరో వైపు పరిశ్రమలు పెరిగి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలి. పామాయిల్ సాగు ఈ రెండు లక్ష్యాలను సాధించగలదు" అని ఆయన అభిప్రాయపడ్డారు. సిద్ధిపేటలో కొత్తగా నిర్మించిన పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఫ్యాక్టరీని ప్రారంభించనున్నారు. రైతుల శ్రమ వృథా కాకుండా, గెలల ప్రాసెసింగ్‌కు సరైన సదుపాయాలు ఉండేలా ఈ ఫ్యాక్టరీలు ఉపయోగపడతాయని మంత్రి తుమ్మల చెప్పారు. రైతులకు తగిన లాభం వచ్చేలా పామాయిల్ గెలల ధరను టన్నుకు రూ.25,000గా నిర్ణయించాలని తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర వ్యవసాయ మంత్రిని అభ్యర్థించారు. అంతేకాకుండా పామాయిల్ తోటల్లో మిరప, పప్పులు, కూరగాయలు వంటి అంతర పంటలు వేసుకుంటే రైతులకు రెట్టింపు ఆదాయం వస్తుందని సూచించారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థులతో మంత్రి తుమ్మల ముచ్చట

**ఖమ్మం, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో వ్యవసాయ కళాశాల విద్యార్థులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. అశ్వరావుపేట సమీపంలోని తన వ్యవసాయ క్షేత్రంలో మంత్రి తుమ్మల విద్యార్థులను కలుసుకొని వారితో సౌహార్దపూర్వకంగా మాట్లాడారు. చివరి సంవత్సరం విద్యార్థులు వ్యవసాయ రంగంలో అనుసరిస్తున్న పద్ధతులు, రసాయన ఎరువుల వాడకం తగ్గించి అధిక దిగుబడులు సాధించే మార్గాలపై మంత్రిని ప్రశ్నించారు. విద్యార్థుల సందేహాలకు మంత్రి తుమ్మల సమాధానాలు ఇస్తూ, ప్రాక్టికల్ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కళాశాల అధ్యాపకులు, డీన్, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులుగా 10మంది ఎంపిక



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలానికి చెందిన 10మంది ఉపాధ్యా యులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. భాస్కర్, వీరస్వామి, రవీందర్ రెడ్డి, యాదగిరి, స్వరూప రాణి, అమృ, శ్రీనివాస్ రెడ్డి, ఉపేంద్ర, లక్ష్మీనారాయణ, విజయలక్ష్మి ఎంపికైయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఖమ్మం కలెక్టర్ ఆఫీసులో అదనపు కలెక్టర్ లు శ్రీనివాసరెడ్డి రెడ్డి, డాక్టర్ శ్రీజ చేతుల మీదుగా అవార్డుని ప్రధానం చేశారు. ఎంపికైన 10మంది ఉపాధ్యాయులకు కూసుమంచి ఎంఈఓ రామాచారి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సంపూర్ణ చంద్రగ్రహణం.. ఆలయాలు మూసివేత



**కూసుమంచి, మహా:** సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా కుసు మంచి మండలంలోని ప్రధాన ఆలయాలను అర్చకులు దేవదా యశాఖ అధికారులు ఆదివారం ఉదయం నుంచి మూసివేశారు. చిన్న తిరుపతి గా పేరుగాంచిన ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, జీళ్ళచెరువు గ్రామంలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంను, పురాతన శివాలయం కూసుమంచి శ్రీ గణపేశ్వరాలయం, పెరిక సింగారంలోని శ్రీ వేణుగోపాలస్వామి స్వామి దేవాలయం, నాయకన్ గూడెంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అధికారులు, అర్చకులు ఆదివారం మధ్యాహ్నం 2.20గంటలకు మూసివేశారు. రాత్రి 9-53 నిమిషములకు సంభవించు రాహుగ్రస్తా సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా ఆదివారం ఆలయాలను మూసి వేసి, సోమవారం ఉదయము ఆలయ శుద్ధి, భింబశుద్ధి, పూర్వాభాద్ర, నక్షత్ర పూర్వక అభిషేకములు నిర్వహించి తిరిగి ఆలయాలను తెరవనున్నారు. అనంతరం 10 గంటల నుండి భక్తులను దర్శనమునకు అనుమతించబడుతుందని అధికారులు తెలిపారు.

## సెప్టెంబర్ 9న జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం,మహా:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 9న మంగళవారం ఉదయం 10.00 గంటలకు గాంధీ చౌక్ లోని కోటక్ మహేంద్ర బ్యాంక్ పైన గల రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో పని చేసే విధంగా రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో రిలేషన్ షిప్ మేనేజర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం 25 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి పేర్కొన్నారు.

## యూరియా కోసం ఆందోళన వద్దు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 మహా:** రైతులు యూరియా కోసం ఆందోళన చెందనవసరం లేదని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం. సతీష్ అన్నారు. మండలం లోని నాచేపల్లి, నేలకొండపల్లి, రాజేశ్వరపురం, రాజారాంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా పంపిణీ చేస్తున్న యూరియా ను ఆదివారం పరిశీలించారు. పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు... పాలేరు డివిజన్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పాలేరు డివిజన్ 17 సొసైటీలు ఉండగా...రైతులకు యూరియా ను సకాలంలో అందించాలనే ఉద్దేశ్యంతో కొత్తగా 34 ప్రత్యేక కేంద్రాలను ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండేందుకు కేంద్రాలకు కేటాయించిన గ్రామపంచాయతీల రైతులు ఆ కేంద్రం.కు వెళ్లి యూరియా ను తీసుకునేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## ఆరెగూడెం పాఠశాలకు అవార్డుల పంట



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 మహా :** మండలం లోని ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు అవార్డుల పంట పండింది. ఒకటి.. కాదు రెండు కాదు ఏకంగా ఆరు అవార్డులను అందుకున్నారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం ప్రభుత్వ పాఠశాల జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుంది. ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో వివిధ కేటగిరిలో అవార్డులను సొంతం చేసుకున్నారు. పాఠశాలలో 32 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో 66 మంది ని చేర్పించి..నమోదు లో అత్యధిక మార్కులతో అవార్డు ను సొంతం చేసుకున్నారు. అదే విధంగా పదో తరగతి ఫలితాలలో నూరు శాతం సాధించిన విభాగం. మరియు తెలుగు లో 80 శాతం అత్యధికంగా మార్కులు సాధించిన విభాగంలో, ఇంగ్లీషు లో 75 శాతం మార్కులు 'సాధించిన విభాగంలో. అదే విధంగా బడి బాగు కోసం విద్యార్థుల కు ప్రత్యేక ఆటో సౌకర్యం, మరియు ట్యూటర్ ను సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయి అవార్డులను సొంతం చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఒకే పాఠశాల కు ఆరు అవార్డులను . సొంతం చేసుకోవటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడుగా చలమయ్య ఎన్నిక



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 మహా:** మండల ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు గా పసుపులేటి వెంకట చలమయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల ఆటో ట్రాలీ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గా వెన్నపూసల సీతారాములు, అధ్యక్షుడు గా పీ.వీ.చలమయ్య, ఉపాధ్యాక్షుడు గా సీహెచ్.గోపి, ప్రధాన కార్యదర్శి గా జాలా సాయి, కార్యదర్శిగా మాలోత్ శివ, కోశాధికారి గా మామిడి ఉపేందర్, ప్రచార కార్యదర్శి గా జాలారి, కార్యవర్గ సభ్యులు గా వెంకన్న. మామిడి లవన్ సైదులు, నాగరాజు, రాము లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం పలు తీర్మానాలను అమోదించింది. ఈ సమావేశంలో ఆటో యూనియన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## లంబా"డీ"ల ఆత్మగౌరవ సభ



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలంలో సేవాఘడ్ సేవాలాల్ మహారాజ్ గుడి ప్రాంగణంలో లో లంబాడీల ఆత్మగౌర సభ లంబాడీ జాతి సంఘ నాయకులు మేధావులు విజ్ఞులు నిర్వహించారు, సభ ముఖ్య ఉద్దేశం లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తీసివేయాలని సుప్రీంకోర్టులో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావు ఫిర్యాదు, లంబాడి జాతి పై జరుగుతున్న కుట్ర ను వారి ఎమ్మెల్యేలు పై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకొని పక్షాన లంబాడీల దమ్ము చూపిస్తామంటూ రాష్ట్రవ్యాప్తంగా లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తా ఉన్నారు, కావున రేపు అనగా సోమవారం ఉదయం 10గంటలకు టేకులపల్లి మండల కేంద్రంలో, సేవాలాల్ మహారాజ్ మందిరము నుండి ఎమ్మార్వో ఆఫీస్ దాకా లంబాడీల ఆత్మగౌర ర్యాలీ నిర్వహిస్తున్నాం కావున లంబాడి జాతి బిడ్డలు తండాల నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో లంబాడి సంఘ నాయకులు జాతి బిడ్డలు విధిగా పాల్గొనాలి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రేమ చంద్ నాయక్, భూక్య లాలు నాయక్, మూడ్ హుస్సేన్ నాయక్, గుగులోత్ కిష్ణ, భూక్య లక్ష్మణ్, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,భూక్య దళ్ సింగ్ నాయక్, బాణోత్ రామ నాయక్,భూక్య పాపా నాయక్,భూక్య సైదులు నాయక్,భూక్య రవి రాథోడ్,బొడ పుణ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు

## రాజీ మార్గమే రాజమార్గం: వైరా ఎస్ఐ



**వైరా, మహా:** మధిర కోర్టు ఆవరణలో ఈ నెల 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైరా ఎస్ఐ పుప్పాల రామారావు సూచించారు. "రాజీ మార్గమే రాజమార్గం. కక్షలతో ఏదీ సాధించలేం" అని ఆయన పేర్కొన్నారు. రాజీ కుదుర్చుకుంటే ఇరుపక్షాలూ గెలిచినట్టే అవుతుందని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా వేగవంతమైన న్యాయం పొందవచ్చని ఎస్ఐ తెలిపారు. క్రిమినల్, సివిల్, ప్రమాదాల వంటి కేసుల్లో రాజీకి అవకాశం ఉందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# కుంగింది కాళేశ్వరం కాదు కాంగ్రెస్ కళ్ళే కుళ్లిపోయాయి

- నదులకు నడక నేర్పిన నాయకుడు కేసీఆర్
- మేడిగడ్డ తప్ప కాళేశ్వరం అన్నీ సక్రమమే
- కాళేశ్వరం ఒక్కో పిల్లర్ తెలంగాణ అమరవీరుల త్యాగానికి ప్రతీక
- సీతారామ, భక్తరామదాసు ప్రాజెక్టులు పూర్తి చేసి చూపించండి
- భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి



**ఖమ్మం, మహా:** కుంగింది కాళేశ్వరం కాదు, కుళ్లిపోయింది కాంగ్రెస్ నేతల కళ్ళు. కాకతీయులు గొలుసుకట్టు చెరువులు తవ్వితే, కేసీఆర్ గొలుసుకట్టు రిజర్వాయర్లను నిర్మించారు. ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు కాళేశ్వరం గురించి మాట్లాడేముందు, మీ జిల్లాలో ఉన్న సీతారామ, భక్తరామదాసు ప్రాజెక్టులను పూర్తి చేయాలి అని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆదివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకత్వంతో కలిసి భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రుల ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న విమర్శలను ఆయన ఘాటుగా తిప్పి కొట్టారు. తెలంగాణ సాధనలో కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రాధాన్యతను వివరించారు. "ఒకనాడు గోదావరి తలాపున పారుతున్నా, తాగడానికి కూడా నీళ్లు లేవు. కేసీఆర్ ఉద్యమకారుడిగా, రాష్ట్రానికి ఇంటిపెద్దగా, గోదావరి , కృష్ణా జలాలను తెలంగాణ పంట పొలాలకు మళ్లించేందుకు కృషి చేశారు. ఆ కృషి ఫలితమే కాళేశ్వరం" అన్నారు. తుమ్మడిహట్టి నుండి మేడిగడ్డకు నీటిని తరలించడం, ప్రాణహిత-గోదావరి సంగమాన్ని సద్వినియోగం చేయడం ద్వారా రైతుల కలలను నిజం చేసిన ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. మేడిగడ్డ వద్ద రెండు పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వరమే కుంగిందని కాంగ్రెస్ నేతలు అబద్ధ ప్రచారం చేస్తున్నారు. కానీ మిగిలిన అన్ని బ్యారేజీలు, పంప్ హౌస్‌లు చెక్కుచెదరకుండా ఉన్నాయి. అసలు కాళేశ్వరం పర్యటనకు మేమే వెళ్లి చూశాం. ఒక్క మేడిగడ్డ తప్ప, మిగిలినవి అన్నీ బాగానే ఉన్నాయి" అని స్పష్టం చేశారు. అలాగే, కాంగ్రెస్ కాలంలో ప్రారంభమైన ఎల్లంపల్లి ప్రాజెక్టును కూడా కేసీఆర్ పూర్తిచేసి, కాళేశ్వరంలో భాగం చేశారని గుర్తుచేశారు. కేసీఆర్ నదులకు నడక నేర్పిన నాయకుడు. రివర్స్ పంపింగ్ ద్వారా గోదావరి జలాలను తెలంగాణ ఎడారుల బీళ్లకు మళ్లించారు. ఒక్కో పిల్లర్, ఒక్కో బాహుబలి మోటార్ తెలంగాణ అమరవీరుల త్యాగానికి ప్రతీక. కాళేశ్వరం అనేది కేవలం ప్రాజెక్ట్ కాదు, అది తెలంగాణ రైతుల ఊపిరి" అని చెప్పారు. ప్రస్తుత ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం పై ఒకరికంటే ఒకరు ఎగిరి పడుతూ విమర్శలు చేస్తున్నారు. మీకు నిజంగా దమ్ముంటే, సీతారామ, భక్తరామదాసు ప్రాజెక్టుల మిగిలిన పనులను పూర్తిచేసి చూపించండి. కేసీఆర్ గారు ఇప్పటికే 80% పూర్తి చేశారు. మిగతా పనులను త్వరగా పూర్తి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ధర్మం" అన్నారు. నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బిచ్చాల తిరుమలరావు, డోకుపర్తి సుబ్బారావు, మందడపు శంకర్ రావు, పగడాల నరేందర్, కొండల రావు, బలుసు మురళీ కృష్ణ, మహమ్మద్ రఫీ, బెల్లంకొండ గోపి, రాజేష్, అశోక్ సింగ్, షారుక్ అరాఫత్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్పొరేటీకరణకు మోడీ సర్కార్ కుట్ర



**ఖమ్మం, మహా :** వ్యవసాయ కార్పొరేటీకరణకు మోడీ సర్కార్ కుట్ర చేస్తుందని దేశీయ సంస్థలు మాదిరి వ్యవసాయాన్ని కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించి రైతులను కూలీలుగా మార్చే యత్నంలో ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ఆరోపించారు. దేశంలో కార్పొరేట్ శక్తులకు అంతర్జాతీయంగా అమెరికా ఆంక్షలకు మోడీ తలొగ్గారని - ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మంజిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్లో ఆదివారం జరిగింది. సమావేశంలో కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ ఇప్పటికే కార్పొరేట్ -శక్తులకు తలొగ్గి వ్యవసాయ రంగ సబ్సిడీలను రద్దు చేసిన మోడీ సర్కార్ ఇప్పుడు పత్తి దిగుమతిపై సుంకాన్ని రద్దు చేయడం భారతదేశ వ్యాప్తంగా పత్తి రైతులను ఆర్థికంగా దెబ్బతీయడమేనని ఆయన తెలిపారు.

# రాయిగూడెంలో బీఆర్ఎస్ గల్లంతు

## పదిరోజుల్లో మూడోసారి కాంగ్రెస్ గూటికి చేరికలు

### తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 50 కుటుంబాలకు కండువా





**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 మహా:** నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. పదిరోజుల వ్యవధిలో మూడోసారి వరుసగా పెద్ద ఎత్తున చేరికలు జరగడంతో గ్రామంలో బీఆర్ఎస్ ప్రభావం గల్లంతైపోయింది. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీలో చేరటం విశేషం. దీంతో ఆ గ్రామంలో బీఆర్ఎస్‌కి జాడ మిగల్లేదని నేతలు వ్యాఖ్యానించారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవ్వడానికి ప్రధాన కారణమని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి పానకాలు, కుక్కల హనుమంతరావు, ఎనికె జానకిరామయ్య, కోసూరి రాజాబాబు, లక్క రాముడు, వెన్నబోయిన కమలాకర్, ఇరగదిండ్ల నాగరాజు, కోసూరి రమేష్, యడవల్లి సైదులు, వెన్నబోయిన ప్రసాద్, కోసూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే మనందరి లక్ష్యం



**ఖమ్మం, మహా:** పార్టీ అభివృద్ధి, మహిళా కాంగ్రెస్ బలోపేతం, కార్యకర్తల చైతన్యం పెంపుదల మనందరి లక్ష్యమని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శైలజా రెడ్డి సూచించారు. ఆదివారం ఖమ్మం జిల్లా పార్టీ ఆఫీస్ లో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. జనరల్ సెక్రటరీ రామాదేవి, సెక్రటరీ పావని పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంధ మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యులు పాల్గొని అత్యధిక సీట్లు గెలిచే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. మహిళా కాంగ్రెస్ ప్రతి గ్రామంలో బలంగా విస్తరించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. మహిళల హక్కులు, సమాజంలో వారి పాత్ర, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి చేర్చడానికి అందరూ చురుకుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# లంబాడీలు ఎస్టీలే కించపరిచే వ్యాఖ్యలు ఆపాలి




**ఖమ్మం , మహా:** లంబాడీలు ఎస్టీలు కాదని చెబుతూ జరుగుతున్న ప్రచారాన్ని లంబాడీ జేఏసీ తీవ్రంగా ఖండించింది. ఆదివారం ఖమ్మం జడ్పీ సెంటర్ వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ ఈరునాయక్ మాట్లాడుతూ లంబాడీలు రాజ్యాంగబద్ధంగానే ఎస్టీలుగా గుర్తింపు పొందారని స్పష్టం చేశారు. కానీ కొందరు ప్రజా ప్రతినిధులే సుప్రీంకోర్టులో లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని నోటీసులు పంపించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, రెండు వర్గాల మధ్య ఉన్న విభేదాలను సమన్వయం చేసి సమస్యను పరిష్కరించాలన్నారు. లంబాడీలను ఎస్టీలు కాదని కించపరచడం సమాజానికి అనర్థమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బానోత్ కిషన్ నాయక్, భూక్యా బిక్షపతి రాథోడ్, డాక్టర్ రాజ్ కుమార్ యాదవ్, రవి రాథోడ్, మంగ్య నాయక్, రామ్మూర్తి నాయక్, తారా దేవి, సోమ్లా నాయక్, వెంకట్రావు, హీరాలాల్, శోభన్ నాయక్, లక్ష్మణ్ నాయక్, భాస్కయ్య నాయక్, భీముడు నాయక్, బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయన స్ఫూర్తితో ఎన్నో ప్రజా ఉద్యమాలు




**ఖమ్మం, మహా:** తెలంగాణలో పోరాట అగ్గి రగిల్చిన వారిలో సుప్రసిద్ధ కమ్యూనిసు రావి నారాయణరెడ్డి ఒకరని ఆయన పోరాట నిప్పు కణిక అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. నిజాం నిరంకుశ నియంతృత్వ పరిపాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి బానిసలుగా బతుకుతున్న ప్రజలను చైతన్యపరిచిన ఘనుడు రావి నారాయణ రెడ్డి అన్నారు. రావి నారాయణరెడ్డి 34వ –వర్ధంతి సందర్భంగా స్థానిక గిరిప్రసాద్ భవన్ లో ఆదివారం రావి నారాయణరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి సిపిఐ నాయకులు –నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణలో నాటి పరిస్థితులను చూసి తెలంగాణ విముక్తి తప్ప మరో మార్గం లేదని సాయుధ పోరాటంలో రావి నారాయణరెడ్డి ముందు వరుసలో – నిలిచారన్నారు. పల్లె పల్లెలో రైతాంగ పోరాటాన్ని రగిల్చిన మహానీయుల్లో రావి నారాయణ రెడ్డి ఒకరన్నారు. భూమి విలువను తెలిపి అది దున్నే వాడి చేతిలో ఉంటేనే ఈ సమాజానికి శ్రేయస్సు అని ఆయన తెలిపారు. రాజకీయాలకు అతీతంగా యావత్ తెలంగాణ ప్రజలు – మహోన్నతుడిగా గౌరవించే రావి నారాయణరెడ్డి తన జీవిత కాలం కమ్యూనిస్టుగా జీవించారన్నారు. భారతదేశ పార్లమెంటరీ వ్యవస్థలో తొలిసారి జరిగిన ఎన్నికల్లో అప్పటి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజార్టీతో గెలిచి దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టుల సత్తాను చాటారన్నారు. సాయుధ పోరాటంలో అసువులు బాసిన వారికి అండగా నిలబడడంలోనూ పోరాటంలో పాల్గొన్న వారికి పింఛన్లు –ఇప్పించడంలోనూ రావి నారాయణ రెడ్డి కృషి దాగి ఉందన్నారు. చరిత్రను సృష్టించిన ఒక మహానీయుని అడుగు జాడల్లో నడిచేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని హేమంతరావు పిలుపు నిచ్చారు. పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగిడిందని వంద – సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ పోరాట చరిత్రను మననం చేసుకుంటూ భవిష్యత్తు పోరాట కార్యాచరణను రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, కొండపర్తి –గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, రావి శివరామకృష్ణ, మిడికంటి వెంకటరెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, సాంబశివరెడ్డి, జిల్లా నాయకులు నూనె శశిధర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను పరిష్కరంకోసం కృషి చేయాలి




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 7 (మహా):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారానికి కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలని, అవసరమైతే ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో ఆదివారం జరిగిన సిపిఐ లక్ష్మీదేవిపల్లి మండల సమితి సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హరి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిస్కారంకోసం స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు నిరంతరం కృషి చేస్తున్నారని, మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, పోడు భూముల సమస్య, ఫారెస్టు అధికారుల దాడులు తదితర డిమాండ్ల పరిస్కారంకోసం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జరగనున్న కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పార్టీలకతీతంగా జిల్లా నలుమూలల నుంచి వ్యవసాయ కార్మికులు, పార్టీ, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. 9న కొత్తగూడెం క్లబ్బులో సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్మరణ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో మండల నాయకులు దీటి లక్ష్మి పతి, కె రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, నూనావత్ గోవిందు, కంటెం శ్రీనివాసరావు, శాపావత్ రవి, కళ్లెం పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 7 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున కొత్తగూడెం డివిజన్ భూ సమస్యలకు సంబంధించి కొత్తగూడెం ఆర్డిఓ ఆఫీస్ లో, మరియు భద్రాచలం డివిజన్ భూ సమస్యలు భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీసులో ప్రజలు తమ దరఖాస్తులు అందజేయాలని, వేరే ఇతర సమస్యలపై దరఖాస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఇన్ వర్డ్ సెక్షన్లో అందజేసి రసీదు పొందువచ్చని, వారు సంబంధిత అధికారులకు పంపిస్తారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో ప్రజావాణి ఉండదని అని తెలిపారు.



# ప్రీ ప్రైమరీ పాఠశాల బదిలీ

**జూలూరుపాడు, సెప్టెంబర్ 07, (మహా):** డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఎంపిక చేసిన వినోబానగర్ ప్రీ ప్రైమరీ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ కావాలనే బదిలీ చేశారని, వినోబానగర్ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మా గ్రామానికి మంజూరీ అయిన పాఠశాలను మా గ్రామంలోనే కొనసాగించాలని మండల విద్యాశాఖ అధికారిని వారు కోరుతున్నారు. గ్రామస్తులకు తెలియకుండా, పాఠశాల ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ హెచ్ఎం ఎలాంటి తీర్మానం ఇవ్వకుండా పాఠశాలను ఎలా బదిలీ చేస్తారని ప్రశ్నిస్తున్నారు. పాఠశాల తరగతి గదుల మరమ్మత్తులు, టాయిలెట్స్ నిర్మాణం కొరకు ప్రభుత్వం సుమారు 3,70, 000 నిధులు కేటాయించిందని తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో ఒక టీచర్ తో పాటు, ఒక ఆయాను నియామకం చేస్తారని అన్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని తమకు తెలియకుండా, తన కాంప్లెక్స్ పరిధిలోని కాకర్ల గ్రామానికి తరలించారని ఆరోపించారు. ఈ విషయంపై ఎంఈఓ ని పలుమార్లు అడిగిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యధావిధిగా మా గ్రామంలోనే పాఠశాలను ప్రారంభించాలని వారు కోరారు.



### మండల విద్యాశాఖ అధికారి వివరణ

ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ ను వివరణ కోరగా.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించటం జరిగిందని, ప్రస్తుతం పాఠశాల పరిస్థితుల పై నివేదికను అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. పాఠశాలకు కావలసిన వసతులు అక్కడ లేనందున పై అధికారుల ఆదేశాల మేరకు పాఠశాలను కాకర్లకు బదిలీ చేయడం జరిగిందని అన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలో కేవలం నాలుగేళ్ల వయసుగల విద్యార్థులకు మాత్రమే తరగతులు నిర్వహిస్తారని, కానీ ఆ గ్రామంలో కేవలం నలుగురు మాత్రమే విద్యార్థులు ఉన్నట్లు పాఠశాల ఉపాధ్యాయుడు నివేదించారని అన్నారు. ఇది కేవలం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పైలట్ ప్రాజెక్ట్ మాత్రమేనని, రానున్న రోజుల్లో మరిన్ని పాఠశాలలను తీసుకుంటారని తెలిపారు. పాఠశాలను మార్చడంలో ఎలాంటి స్వార్థం లేదని, మండల విద్యాశాఖ అధికారిగా పై అధికారుల సూచనల మేరకే తాను విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## టేకులపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

**టేకులపల్లి - మహా :** జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ నందు రోటరీ క్లబ్ అఫ్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ , ప్రైవేట్ సంస్థల యందు పనిచేస్తూ ఎల్లపుడూ విద్యార్థుల ప్రగతి కోసం పాటు పడుతూ అంకితభావంతో పని చేయుచున్న ,ఉపాధ్యాయులను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు .అందులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి పనిచేస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రస్తుత ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం .మోహన్ రావు యొక్క ప్రతిభని ,వారు విద్యార్థులను వివిధ రంగాల పోటీ పరీక్షలలో పాల్గొనేటట్లు ప్రోత్సహిస్తూ వారిని జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా చేస్తున్నందుకు గానూ రోటరీ క్లబ్ అఫ్ కొత్తగూడెం వారు నేషన్ బిల్డర్ అవార్డు ఇస్తూ ఘనంగా సన్మానించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుకే అడ్డంకి

**ఖమ్మం, మహా:** ఇందిరమ్మ పథకం కింద లబ్ధిదారుల కలల ఇళ్లు నెరవేరాల్సిన చోట, ఇసుక కష్టాలు, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం, ప్రభుత్వ వాగ్దానాల విఫలం కారణంగా కలలే కరిగిపోతున్నాయి. ఖమ్మం జిల్లాలోనే 16,153 ఇళ్లు మంజూరయ్యినా, ఇప్పటికీ కేవలం రెండు ఇళ్లు మాత్రమే పూర్తిస్థాయిలో నిర్మాణం పొందడం ఆవేదన కలిగించే విషయం. ఇసుక డిపోలు ఏర్పాటు చేయకపోవడం, సంబంధం లేని దూరపు రీచ్‌లు కేటాయించడం వల్ల లబ్ధిదారులు లక్షలాది రూపాయలు అదనంగా ఖర్చు చేస్తూ అప్పుల బారిన పడుతున్నారు. ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇసుక సమస్య పరిష్కారం కాకపోవడం, ఉచిత ఇసుక పేరుతో ట్రాక్టర్ యజమానుల దోపిడీ ఆగకపోవడం, పేదలపై మళ్లీ భారమయ్యే దుస్థితి ప్రజల్లో విసుగును కలిగిస్తోంది. ఖమ్మం జిల్లా లబ్ధిదారుల కలల ఇళు నిలిచిపోయాయి. 16,153 ఇండ్లలో 12,094 మంది లబ్ధిదారులు ముగ్గులు పోసినా, కేవలం 7,398 ఇళ్లు మాత్రమే బేస్‌మెంట్ స్థాయిలో పూర్తి అయ్యాయి. 1,019 ఇళ్లు స్లాబ్ లెవెల్ వరకు రావడంతో ఆగిపోయాయి. ఇక రెండు ఇళ్లు మాత్రమే పూర్తి స్థాయిలో నిర్మాణం అయ్యాయి. మిగతా ఇళ్లు కేవలం గోడల దాకా వస్తే వస్తున్నాయి కానీ, కలల గడపల వరకు చేరక ముందే ఇసుక అడ్డంకిగా మారింది. ప్రభుత్వం ఉచిత ఇసుక ఇస్తామని చెప్పినా, అది కాగితాలపైనే మిగిలిపోయింది. కేటాయించిన రీచ్‌లు దూరంగా ఉండటంతో రవాణా పేరుతో ట్రాక్టర్ యజమానులు లబ్ధిదారులను దోచుకుంటున్నారు. ఒకప్పుడు 4–5 వేలకే దొరికే ఇసుక ఇప్పుడు 7–10 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. గోదావరి ఇసుక అయితే టన్ను రూ.2 వేలకే పలుకుతోంది. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా, ఇసుక సమస్య పరిష్కారం కాని స్థితిలో ఉంది. మంత్రులే ప్రత్యేక సమావేశాలు పెట్టి, ప్రతి నియోజకవర్గంలో 2–3 డిపోలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినా, నేటికీ ఆ డిపోలు జాడ కనపడడం లేదు. నదుల్లో వరదలతో రీచ్‌లు మూతపడటంతో అక్రమ రవాణాదారులు బోల్తా కొట్టిస్తున్నారు. మధిర, సత్తుపల్లి, పాలేరు, వైరా నియోజకవర్గాల్లో లబ్ధిదారులకు కేటాయించిన రీచ్‌లు దూరంగా ఉండటం వల్ల రవాణా ఖర్చే ఇల్లు నిర్మాణంలో అడ్డంకిగా మారింది. ఖమ్మంరూరల్ మండలంలో ఏదులాపురం లబ్ధిదారులు 30–40 కి.మీ. దూరంలోని హైదర్‌సాయిపేట నుంచి ఇసుక తెచ్చుకోవాల్సి వస్తోంది. ఒక్క ట్రాక్టర్ రవాణాకు 5 వేల రూపాయలు అదనంగా వెచ్చించాల్సి వస్తోంది. ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం ఇస్తున్నా, పెరిగిన ఇసుక, ఇటుక, సిమెంట్, స్టీల్ ధరలు పేదలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఒక్కో ఇల్లు పూర్తిచేయడానికి రూ.7–8 లక్షలు ఖర్చవుతుండటంతో, లబ్ధిదారులు అప్పులు చేయాల్సి వస్తోంది. ఇలా కలల ఇల్లు నిర్మించుకునేందుకు తీసుకున్న పథకం, అప్పుల కట్టలుగా మారుతున్నది. జిల్లాలో ఎక్కడ చూసినా లబ్ధిదారులు అధికార యంత్రాంగంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత ఇసుక అందిస్తామని చెబితేనేం, అందించకపోవడం వల్ల పేదలే ఇసుక మాఫియాకు బలి అవుతున్నారు. ఇళ్లు పూర్తి కావాలంటే ముందుగా ఇసుక సమస్యకు పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

**మణుగూరు, మహా:** మణుగూరు వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం సందర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విస్తరించే అవకాశం ఉండటంతో రోగులు, వారికి తోడుగా వచ్చిన సేవకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోగులను ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ వారికి అవసరమైన వైద్యసేవలు అందుబాటులో ఉంచాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సునీల్, గౌరీ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పీరినాకి నవీన్, శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ కూచిపూడి బాబు, పాతూరి వెంకన్న, బొజ్జ త్రిమూర్తులు, గాండ్ల సురేష్ పాల్గొన్నారు.





# రాజీవ్ స్వగృహ ఫ్లాట్లకు మోక్షం

**ఖమ్మం, మహా:** ఖమ్మం రూరల్ మండలం పోలంపల్లి వద్ద నిర్మించబడిన రాజీవ్ స్వగృహ ఫ్లాట్లు ఎట్టకేలకు వెలుగులోకి రాబోతున్నాయి. దాదాపు పదేళ్లుగా అసంపూర్తిగా, నిర్లక్ష్యంగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్టును ప్రస్తుత ప్రభుత్వం పునరుద్ధరించింది. మొత్తం 575 ఫ్లాట్లకు సంబంధించి ఈనెల 8న టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని ప్రకటించడం, గృహ రహిత కుటుంబాలకు కొత్త ఆశలు నింపుతోంది. ఇప్పటివరకు పలు కారణాలతో నిలిచిపోయిన ఈ ప్రాజెక్టు, ఇప్పుడు పూర్తి స్థాయిలో వాడుకలోకి రానున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాజీవ్ స్వగృహ పథకం కింద నిర్మించబడిన ఫ్లాట్లు గృహావసరాల కలను సాకారం చేయబోతున్నాయి. ఖమ్మం రూరల్ మండలం పోలంపల్లి వద్ద 575 ఫ్లాట్ల నిర్మాణం సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉండిపోయింది. కానీ ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తి చేసి, ప్రజలకు అందించేందుకు టెండర్ల ప్రక్రియను ప్రారంభించనుంది. ఈనెల 8న అధికారికంగా టెండర్లు ఆహ్వానించనున్నట్లు సంబంధిత శాఖలు వెల్లడించాయి. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాజెక్టు సగంలో ఆగిపోయి, గృహ కలలు కంటున్న వందలాది కుటుంబాలు నిరాశకు గురయ్యాయి. ఖాళీ భవనాలు కాలక్రమేణా పాడైపోయి, చుట్టుపక్కల ప్రాంతం నిరుపయోగంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో నూతన ప్రభుత్వం కదలిక చూపడం స్థానికులకు ఊరటనిస్తోంది. ఖమ్మం నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో గృహ అవసరాలు విపరీతంగా పెరిగాయి. రియల్ ఎస్టేట్ ధరలు ఆకాశాన్ని తాకుతుండడంతో మధ్యతరగతి, తక్కువ ఆదాయ వర్గాలకు గృహం సొంతం కావడం కష్టసాధ్యం అయింది. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రాజెక్టులు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంటాయి. పోలంపల్లి వద్ద 575 ఫ్లాట్ల విడుదలతో కొంతమేరకు గృహ సంక్షోభానికి ఉపశమనం లభిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ఈసారి టెండర్ల కేటాయింపుల్లో పారదర్శకత తప్పనిసరి. గతంలో ఇలాంటి ప్రాజెక్టుల్లో అవినీతి ఆరోపణలు రావడం, మధ్యవర్తుల జోక్యం పెరగడం ప్రజల్లో అనుమానాలు కలిగించాయి. ఈసారి ప్రభుత్వం కఠిన పర్యవేక్షణతో ముందుకెళ్తేనే నమ్మకం పెరుగుతుంది. ప్రాజెక్టు పూర్తి కావడంతో పోలేపల్లి ప్రాంతంలో మౌలిక వసతులు, రవాణా సౌకర్యాలు, వ్యాపార అవకాశాలు కూడా పెరగనున్నాయి. ఈ ఫ్లాట్లు కేవలం గృహావసరాలను తీర్చడమే కాకుండా, ఖమ్మం నగరానికి కొత్త విస్తరణా దిశలో ప్రోత్సాహకరంగా నిలుస్తాయని అధికారులు భావిస్తున్నారు.



## ఆకట్టుకున్న గణపతి బప్పా ఊరేగింపు

**మణుగూరు, మహా :** వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. పట్టణ ప్రధాన రహదారులపై ఆదివారం సాయంత్రం నిర్వహించిన గణనాథుని నిమజ్జన ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది. వెజిటబుల్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఊరేగింపు ఘనంగా సాగింది. భక్తుల హర్షధ్వానాల మధ్య గణపతిని అలంకరించి ఊరేగించగా, కాళీమాత అవతారంతో పాటు వివిధ వేషధారణలతో చిన్నారులు, యువకులు అందరి దృష్టిని ఆకర్షించారు. రహదారి వెంట భక్తులు, చిన్నారులు వినాయకుడికి వీడ్కోలు పలికారు. డీజే సౌండ్స్, డప్పు వాయిద్యాల మోతతో వాతావరణం మార్మోగింది. కుర్రకారు ఊరేగింపులో చిందులేస్తూ ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. భక్తులు శోభాయాత్రలో పాల్గొని గణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం సమీపంలోని గోదావరి నదిలో గణనాథుని విగ్రహాన్ని భక్తిపూర్వకంగా నిమజ్జనం చేశారు.



## నేడు స్థానిక ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశం



**కారేపల్లి, మహా:** ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి సోమవారం రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధిలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పీ.శ్రీనివాస్ తెలిపారు. సింగరేణి మండలంలోని (16) ఎంపీటీసీ స్థానాల కు సంబంధించి అన్ని గ్రామపంచాయతీలు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డులపై డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శించటం జరిగిందని తెలిపారు. దీనిపై రాజయకీయ పార్టీలు, ప్రజాప్రతినిధుల సమావేశంలో చర్చించటం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా పై అభ్యంతరాలు స్వీకరించటం జరుగుందన్నారు. తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా 10వ తేదిన ప్రకటించుట జరుగుతుందని తెలిపారు.

## ఫోటో ఎక్స్ పో పోస్టర్ ఆవిష్కరణ

**మణుగూరు, మహా :** ఈనెల 19, 20, 21 తేదీలలో జరగనున్న ఫోటో ఎక్స్ పోకు సంబంధించిన పోస్టర్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అదివారం ఆవిష్కరించారు. మణుగూరు మండలం ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమంలో సభ్యులు వి కృష్ణమోహన్, పూసులూరు శ్రీనివాస్, అఖిల శ్రీనివాస్ జేమ్స్, సిరియాల సురేష్, వెంకట్, పొనగంటి కృష్ణ పూర్ణచందర్రావు, అజీజ్ పాల్గొన్నారు.

## మండల పరిషత్ ఎన్నికలపై అఖిలపక్ష సమావేశం

**మణుగూరు, మహా :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరగబోయే ఎంపిపి, జెడ్ పిపి ఎన్నికలలో పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాల ముసాయిదాపై అభ్యంతరాలు, సూచనలు స్వీకరించుటకై అఖిలపక్ష సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు.

## కారేపల్లిలో లంబాడీల రాస్తారోకో

**కారేపల్లి, మహా :** కారేపల్లిలో లంబాడీలు ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. లంబాడీల జేఏసీ ఆధ్యర్యంలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా లంబాడీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనే రాజకీయ కుట్రను తిప్పికొడదామన్నారు. గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోని లంబాడీలపైజరుగుతున్న విషప్రచారాన్ని అపాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడీల స్థితిగతులపై స్పష్టమైన నివేదకను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు బానోత్ బన్సీలాల్, వాంకుడో కోటేశ్వరరావు, భూక్య సురేష్, బానోత్ రాములు నాయక్, మాలోత్ దేవ్ సింగ్ నాయక్, భానోత్ శంకర్ నాయక్, భూక్య రామకోటి రాథోడ్, గుగులోత్ దంజిలాల్, భూక్య సుజాత, గుగులోతు మాన్‌సింగ్, మాలోత్ బాలు, బానోత్ మోహన్, అజ్మీర నాగేశ్వరరావు, గుగులోత్ మంగ్యా, అజ్మీర బిచ్చానాయక్, జర్పల రమేష్ పాల్గొన్నారు

## యూరియా పంపిణిని తనిఖీ చేసిన తహసీల్ధార్



**కారేపల్లి, మహా:** కారేపల్లి సోసైటీలో రైతులకు కూపన్లపై యూరియా పంపిణిని ఆదివారం సింగరేణి తహసీల్ధార్ అనంతుల రమేష్, ఎస్సై బ్కెరు గోపీ లు తనిఖీ చేశారు. సోసైటీ గోడౌన్‌లో ఎరువులను, స్టాక్ రికార్డులను వారు పరిశీలించారు. కూపన్ల వారిగా రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాను పంపిణి చేయాలని సోసైటీ కార్యదర్శి బల్లు హనుమంతరావుకు సూచించారు. యూరియా కొరత ఉందని రైతులు అపోహ పడవద్దన్నారు. ప్రతి రోజు సోసైటీ ద్వారా యూరియా పంపిణి జరుగుతుందని వారు తెలిపారు. యూరియా పంపిణిలో రైతులు సోసైటీ సిబ్బందికి, వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. వీరి వెంట సోసైటీ డ్కెరక్టర్ దేగల ఉపేందర్ తదితరులు ఉన్నారు.